www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా



2

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 36 | ఆదివారం | 08 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



## 30 రోజుల్లో నాలుగో ఘటన!

### కేదార్ నాథ్ వద్ద హెలికాప్టర్ క్రాష్ ల్యాండింగ్...

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రా మార్గంలో హెలికాప్టర్ ప్రమాదాలు కొనసాగుతున్నాయి. తాజాగా శనివారం ఉదయం కేదార్‌నాథ్‌కు యాత్రికులను తీసుకెళుతున్న ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన హెలికాప్టర్ రుద్రప్రయాగ్ జిల్లాలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. 2లో..

## రూ.151 కోట్ల భారీ విరాళం ఇచ్చిన ముఖేశ్ అంబానీ



తొలిఅడుగు, డెస్క్ : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తాను విద్యనభ్యసించిన ముంబయిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసీటీ)కి ఏకంగా రూ.151 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని సంస్థ 2లో..



## భారీ ఎన్‌కౌంటర్

### ఐదుగురు మృతి, వీరిలో ఇద్దరు ఆడవాళ్లు

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా 2లో..

## నేను ఆపకుంటే భారత్-పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది



2లో..

- ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో దారుణం
- బాయ్‌ఫ్రెండ్‌తో మాట్లాడిందని కూతురిని చంపిన తల్లి
- బాధితురాలి తల్లితో పాటు పలువురు అరెస్ట్

## కూతుర్ని చంపిన కసాయి తల్లి



తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో మాతృత్వానికే మచ్చ తెచ్చే ఘటన జరిగింది. కన్నతల్లే కర్కశంగా కూతుర్ని కడతేర్చిన దారుణం వెలుగులోకి వచ్చింది. తన 17ఏళ్లు కూతుర్ని మరికొందరితో కలిసి పాశవికంగా చంపేసింది ఓ తల్లి. మృతదేహాన్ని ముక్కలుగా కోసి కాలువల్లో పడేసింది. శుక్రవారం (జూన్ 6) స్థానిక కెనాల్‌లో గుర్తుతెలియని అమ్మాయి మృతదేహం లభ్యమైంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి బాధితురాలి కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఒక బాలుడు కూడా ఉండటం గమనార్హం. మీరట్ ఎస్‌ఎస్పీ విపిన్ తాడా తెలిపిన వివరాల ప్రకారం.. మీరట్ ప్రాంతంలోని పార్తాపూర్ కాలువలో తలలేని 17 ఏళ్ల అమ్మాయి శరీరం మృతదేహం కనిపించింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే దర్యాప్తు సమయంలో పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి.

## అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య



తొలిఅడుగు, రంగారెడ్డి : అప్పులు తెచ్చి పంటలు సాగు చేయగా సరైన దిగుబడి రాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఇద్దరు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని ఆర్గొండకు చెందిన రైతు జంగిటి పెంటయ్య (48).. పొలంలో బోరు వేయడంతో పాటు ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్ల కోసం, మొక్కజొన్న పంట వేసేందుకు అప్పులు చేశాడు. అయితే, పంట దిగుబడి రాకపోవడం, చేసిన అప్పులు రూ.6 లక్షలకు చేరడంతో వాటిని ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తితో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

### – తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు



తొలిఅడుగు, డెస్క్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని పదవుల నుంచి తొలగించడానికి వెనుకాడబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీకి, ప్రభుత్వానికి అప్రతిష్ఠ తెచ్చే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన కరాఖండిగా స్పష్టం చేశారు. తొలిసారి గెలిచిన శాసనసభ్యులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అతివిశ్వాసానికి పోతే తీవ్ర నష్టం తప్పదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం 2లో..

## కేబినెట్‌లో కొత్తగా ముగ్గురు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ముగ్గురు కొత్తవారికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు ఆమోదం లభించింది. కాగా ఈ ముగ్గురు ఎవరన్న విషయంపై తాజాగా క్లారిటీ వచ్చింది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రిగా అవకాశం లభించింది. అలానే.. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలకు కూడా కేబినెట్‌లో బెర్త్ ఖరారైంది. మాల, మాదిగ, ముదిరాజ్ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించారు. ఆదివారం ముగ్గురు నేతలు మంత్రులుగా

## ఈటలపై తుమ్మల ఫైర్

### – కాళేశ్వరం కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తుమ్మల ఫైర్





తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: బీజేపీ నేత, హైదరాబాద్–మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తప్పుబట్టారు. కాళేశ్వరం కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తుమ్మల ఆగ్రహించారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరానికి శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకులగూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం 2లో..

# 30 రోజుల్లో నాలుగో ఘటన!

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. గడిచిన నెల రోజుల వ్యవధిలో చార్‌ధామ్ మార్గంలో ఇది నాలుగో హెలికాప్టర్ సంబంధిత ఘటన కావడం గమనార్హం. వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం సిర్సి హెలిప్యాడ్ నుంచి ఐదుగురు యాత్రికులతో ఒక ప్రైవేట్ హెలికాప్టర్ కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, బడాసు ప్రాంతంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో హెలికాప్టర్ తోక భాగం విరిగిపోయింది. అయితే, ఈ ఘటనలో ఐదుగురు యాత్రికులతో సహా ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. ఫాటా, గుప్తకాశీలతో పాటు సిర్సి హెలిప్యాడ్ నుంచి కూడా కేదార్‌నాథ్‌కు యాత్రికులను హెలికాప్టర్ల ద్వారా చేరవేస్తుంటారు.

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "సిర్సి నుంచి ప్రయాణికులతో బయల్దేరిన హెలికాప్టర్, హెలిప్యాడ్‌కు బదులుగా రోడ్డుపై ముందుజాగ్రత్త చర్యగా ల్యాండ్ అయిందని ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూసీఏడీఏ) సీఈఓ తెలియజేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు సమాచారం అందించాం. మిగిలిన కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, గత 30 రోజుల్లో చార్‌ధామ్ యాత్రా మార్గంలో ఇది నాలుగో హెలికాప్టర్ ప్రమాదం. మే 8వ తేదీన గంగోత్రి సమీపంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మరణించారు. మే 12న బద్రీనాథ్ హెలిప్యాడ్ వద్ద ఒక హెలికాప్టర్ రెక్క అక్కడే ఉన్న వాహనాన్ని తాకడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఇక మే 17న కేదార్‌నాథ్ ప్రాంతంలో ఉదయం సుమారు 11:50 గంటలకు ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక ఎయిర్ అంబులెన్స్ తోక భాగం నేలను తాకడంతో ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో పైలట్, ఒక వైద్యుడు, నర్సింగ్ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. వరుస ఘటనల నేపథ్యంలో యాత్రికుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రూ.151 కోట్ల భారీ విరాళం ఇచ్చిన ముఖేశ్ అంబానీ

అభివృద్ధికి ఏ విధంగానైనా ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. విఖ్యాత రసాయన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎంఎం శర్మ జీవిత చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకున్న 'డివైన్ సైంటిస్ట్' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ముఖేశ్ అంబానీ ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విరాళం తన గురువు ప్రొఫెసర్ శర్మకు ఇచ్చే గురుదక్షిణ అని పేర్కొన్నారు. ముఖేశ్ అంబానీ 1970వ సంవత్సరంలో ఐసీటీ నుంచి కెమికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయ్యారు. ఆ రోజుల్లో ఈ సంస్థను యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (యూడీసీటీ)గా పిలిచేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. సుమారు మూడు గంటలకు పైగా ఐసీటీ ప్రాంగణంలో గడిపిన అంబానీ, యూడీసీటీలో తన విద్యార్థి దశ జ్ఞాపకాలను, ప్రొఫెసర్ శర్మతో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ప్రొఫెసర్ శర్మ దార్శనికత వల్లే భారత ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలకు బీజం పడిందని అంబానీ అభిప్రాయపడ్డారు. "భారత పరిశ్రమను లైసెన్స్ పర్మిట్ రాజ్ కబంధ హస్తాల నుంచి విడిపిస్తేనే దేశం పారిశ్రామికంగా పురోగమిస్తుందని, ప్రపంచ దేశాలతో పోటీ పడగలదని ప్రొఫెసర్ శర్మ బలంగా నమ్మేవారు. ఈ విషయాన్ని అప్పటి పాలకులకు అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన విజయం సాధించారు," అని అంబానీ వివరించారు. తన తండ్రి, రిలయన్స్ వ్యవస్థాపకులు ధీరూబాయ్ అంబానీ కూడా దేశ పారిశ్రామిక ప్రగతి కోసం ఎలా తపించేవారో, అదే ఆకాంక్ష ప్రొఫెసర్ శర్మలో కూడా కనిపించేదని ఆయన అన్నారు. ప్రొఫెసర్ శర్మను 'గురు ఆఫ్ భారత్'గా అభివర్ణిస్తూ, ఆయన సేవలకు గుర్తింపుగా ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు ముఖేశ్ అంబానీ సభాముఖంగా తెలిపారు.

# భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులు ఉన్నారు. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. యాంటీ-నక్సల్ ఆపరేషన్‌లో భాగంగా బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇప్పటివరకు, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న యాంటీ-నక్సల్ ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు మొత్తం ఏడు మావోయిస్టు కార్యకర్తల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతదేహాలు ఉన్నాయి.



# నేను ఆపకుంటే భారత్-పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో తాను జోక్యం చేసుకుని అణు యుద్ధం సంభవించకుండా ఆపగలిగానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే ఇరు దేశాల మధ్య ఘర్షణలు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆశ్చర్యకరంగా, ట్రంప్ వాదనలకు రష్యా నుంచి మద్దతు లభించగా, భారత అధికారులు మాత్రం ఈ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఈ విషయంపై తమ ఆందోళనలను నేరుగా తెలియజేశారు.



**– ట్రంప్ వ్యాఖ్యలు, రష్యా సమర్థన**

శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ, డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకు తెలుసా, నేను ఒక పెద్ద సమస్యను పరిష్కరించాను, దాని గురించి ప్రజలు ఎక్కువగా మాట్లాడరు, నేను కూడా ఎక్కువగా చెప్పను. కానీ భారత్, పాకిస్తాన్ మధ్య అణు సమస్యను, బహుశా అణుయుద్ధాన్ని నివారించాను. నేను పాకిస్తాన్‌తో మాట్లాడాను, భారత్‌తో మాట్లాడాను, వారికి గొప్ప నాయకులు ఉన్నారు, కానీ వారు తీవ్రంగా ఘర్షణ పడుతున్నారు, అది అణుయుద్ధానికి దారితీసేది," అని ట్రంప్ తెలిపారు. ఘర్షణలు కొనసాగితే అమెరికాతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించిన తర్వాతే ఇరు దేశాలు దాడులు ఆపాయని ఆయన వివరించారు.

**– భారత్ తీవ్ర అభ్యంతరం**

అయితే, అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు దౌత్యపరమైన ప్రతిఘటనకు దారితీశాయి. అమెరికాలో పర్యటిస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ట్రంప్ మధ్యవర్తిత్వ వాదనలను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద నేరుగా ప్రస్తావించినట్లు తెలిపారు. "ఉపాధ్యక్షుడు వాన్స్‌తో సమావేశం అద్భుతంగా, చాలా స్పష్టంగా జరిగింది. మధ్యవర్తిత్వం అనే ఈ ప్రశ్నకు మా వైఖరిని స్పష్టంగా తెలియజేశామని నేను భావిస్తున్నాను, ఉపాధ్యక్షుడు వాన్స్ మా వాదనలను పూర్తిగా అర్థం చేసుకున్నారు," అని థరూర్ వివరించారు.

# ఈటలపై తుమ్మల ఫైర్

మొదటిపేజీ తరువాయి

అబద్ధం అని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. 'కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కమిషన్ ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటల పట్ల గౌరవం ఉంది, కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలని అనుకుంటున్నా. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటలే సమాధానం చెప్పాలి. తుమ్మల కూడా కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం అంశం కేబినెట్ ఉమ్మడి నిర్ణయమని చెప్పడం సరికాదు. హరీష్ రావు అబద్దాల హరీష్ రావుగా మారిపోయారని' మంత్రి తుమ్మలదఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం అంశం కేబినెట్ ఉమ్మడి అన్నారు.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

అలాగే, రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఎక్లాసఖాన్‌పేటకు చెందిన రైతు ఒట్టెల కుమార్(38) వ్యవసాయంతో పాటు నాలుగు పాడి ఆవులను తెచ్చుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆవులు చనిపోవడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. ఎక్లాసఖాన్‌పేటకు చెందిన రైతు ఒట్టెల కుమార్(38) వ్యవసాయంతో పాటు నాలుగు పాడి ఆవులను తెచ్చుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆవులు చనిపోవడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు.

# పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంగా ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని, అదే రోజు అమరావతిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ స్థాయిల్లోని పార్టీ నాయకులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంతో పాటు పార్టీలోని ప్రతి ఒక్కరి పనితీరుపైనా తాను నిరంతరాయంగా సర్వేలు చేయిస్తున్నానని, ఎప్పటికప్పుడు సమాచారం సమీకరిస్తున్నానని చంద్రబాబు తేల్చిచెప్పారు. "మీరు వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆకాంక్ష. అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు నిశితంగా గమనిస్తుంటారు. కాబట్టి, ప్రతి అడుగు ఆచితూచి వేయాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఆరు నెలలకోసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నివేదికలు తెప్పించుకుంటానని, మెరుగైన పనితీరు కనబరిస్తే అభినందించి, మరిన్ని అవకాశాలు కల్పిస్తానని, లోపాలుంటే మాత్రం కఠిన చర్యలు తప్పవని, ఈ విషయంలో రాజీ పడేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. "వ్యవస్థకు నష్టం కలిగించే ఏ ఒక్కరినీ ఉపేక్షించను. మెజారిటీ ప్రజాప్రతినిధులు తమ పనితీరుతో ప్రజలకు చేరువయ్యారు. అయితే, కొందరి వల్ల నష్టం వాటిల్లుతోంది. త్వరలోనే ప్రతి ఎమ్మెల్యేతో వ్యక్తిగతంగా సమావేశమవుతాను," అని సీఎం పేర్కొన్నారు.



కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 12న రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు, సాయంత్రం అమరావతిలో సమీక్ష ఉంటుందన్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయింది. ఏడాదిలోనే మనం స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి," అని సూచించారు. ఈ నెల 12 లేదా 14లోగా 'తల్లికి వందనం', ఈ నెలలోనే 'అన్నదాత', ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులిచ్చామని, 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధి అని, పోలవరం - బనకచర్ల అనుసంధానంతో తెలంగాణకు నష్టం లేదని స్పష్టం చేశారు.

# రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిధుల సమీకరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను విక్రయించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆస్తులను దశల వారీగా అమ్మకానికి ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 20వ తేదీ నాటికి విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై గృహనిర్మాణ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 11 ప్రాంతాలలో నిర్మాణం పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు, హౌసింగ్ బోర్డు పరిధిలోని మరో 4 ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇతర ఖాళీ స్థలాలను కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం చేపట్టనున్న ఈ విక్రయాల ద్వారా ఎలాంటి వివాదాలు లేని, స్పష్టమైన యాజమాన్య హక్కులు కలిగిన ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి



ఇది మంచి అవకాశమని కమిషనర్ గౌతమ్ అభిప్రాయపడ్డారు.

# ఏఐజీ ఆస్పత్రిలో స్వల్ప అగ్ని ప్రమాదం

**– అప్రమత్తమైన అగ్నిమాపక బృందం**




గచ్చిబౌలి /తొలిఅడుగు : హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక బృందానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీన చేరుకొని మంటలు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. పెద్ద నష్టం ఏమి జరగపోయినా మంటలు ఎలా వచ్చాయనేది ప్రశ్నార్థకంగా మారింది. నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈరోజు (శనివారం) స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈరోజు ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటుంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.


# గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు...



– మాజీ ఎంఎల్ఏ కుందూరు

తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 07 : బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు గిద్దలూరు వైసిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కుందూరు. నాగార్జున రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం,ఈ రెండూ బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలని పేర్కొన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగ జరుపుకుంటారని.. త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో చేసుకునే బక్రీద్ అని.. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

# ఈనెల 10 వరకు సచివాలయాల్లో ఆన్ లైన్ సేవలు బంద్



తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 07 : రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో మంగళవారంరాత్రి వరకు అన్ని రకాల ఆన్లైన్ సర్వీసులు నిలిచిపోనున్నట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తెలిపింది. ఏపీ సేవ పోర్టల్ మైక్రోసాఫ్ట్ క్లౌడ్ నుంచి రాష్ట్ర డేటా సెంటర్ కు తరలిస్తున్న కారణంగా ఈ అంతరాయం కలగనున్నట్టు ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల్లో సైతం కొన్ని రకాల సేవలు నిలిచిపోతాయని వివరించారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీ కరణ పత్రం, భూమి మ్యుటేషన్లు, రేషన్ కార్డు ఇళ్ల స్థలాల పట్టాల దరఖాస్తులు వంటివి, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ, వాటర్ ట్యాక్స్, పట్టణ పరి పాలన సంబంధిత సేవలు, మత్స్యశాఖ సేవలు మీ–సేవలో సైతం అందుబాటులో ఉండవని వివరించారు. ఇతర ప్రభుత్వ సేవలు మాత్రం మీ–సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలి





**– కర్మాజీవి పుస్తకాన్ని ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



తొలిఅడుగు, నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 07 : నిజామాబాద్ నగరానికి చెందిన కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటిని శనివారం నిజామాబాదు నగరంలోని మార్కండేయ కల్యాణ మండ పంలో నిజామబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలని సూచి ంచారు.కర్మ జీవి అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చి భారతీయ సాంస్కృతిక మూలాలను కవితా మయం చేసిన ఇప్పకా యల సుదర్శన్ అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. సమకాలీన అంశాలకు చిత్రిక పట్టేలా కవిత్వం రాసిన రచయిత సుదర్శన్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.కర్మజీవి ద్వారా ఇప్పకాయల సుదర్శన్ జీవితంలోని జీవనసారాన్ని మొత్తం పుస్తకరూపంలో తీసుకువచ్చారని అన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు గణపతి అశోక్ శర్మ,కాసర్ల నరేష్ రావు, వీపీ చందన్ రావ్, శ్రీమన్నారాయణ, నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అద్యక్ష కార్యదర్శులు పెంట దత్తాద్రి,చౌటి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు తదితరులు పాల్గొన్నారు

# ఈద్గాల వద్ద బందోబస్తును పరిశీలించిన సీపీ

తొలి అడుగు, నిజామాబాద్, జూన్ 07 : బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాల వద్ద బందోబస్తును శనివారం సీపీ సాయి చైతన్య పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్, బోధన్ లోని నర్సిరోడ్డు ఈద్గాలను సీపీ పరిశీలించారు. అనంతరం ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాల వద్ద బందోబస్తును ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులను ఆదేశించారు. సీపీ వెంట ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఆర్బీ ఏసీపీ రవీందర్, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.





# వడ్డీచర్ల గ్రామంలో ఉచిత టైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంప్ - విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

తొలిఅడుగు, జనగాం, జూన్ 07 : శనివారం డి వై ఎస్ ఓ జనగామ జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ చర్ల గ్రామంలో ఉచిత టైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, స్కూల్ చైర్మన్ జాకిరా సుల్తానా రేగు యాదగిరి, చిటుకుల అశోక్ పాల్గొన్నారు. కాగా విద్యార్థులు నెల రోజులు నేర్చుకున్న టైక్వాండో చేసి చూపించారు. ముఖ్యులు మాట్లాడుతూ .. ప్రతీ విద్యార్థి వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా టైక్వాండో సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. స్పోర్ట్స్ మీద అవగాహన కల్పిస్తే పిల్లలు వాళ్ల తల్లిదండ్రులకు, మన ఊరికి దేశానికి మంచి పేరును తీసుకొస్తారని తెలియజేశారు. టైక్వాండో మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ... వడ్డిచెర్ల గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకి టైక్వాండో నేర్పించడానికి తనకు అవకాశం ఇచ్చిన డి వై ఎస్ ఓ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. సహకరించిన వడ్డిచెర్ల గ్రామం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.







## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసి ఇటీవల గుండెపోటుతో చనిపోయిన రైల్వే స్టేషన్ తోగూడెం వాసి కొమ్ము నరసింహారావు (60) కుటుంబానికి సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కొమ్ము నరసింహా రావు కుమారుడు కొమ్ము గణేష్ కి శనివారం నాడు ఆ నగదు అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్, కుంట రవిలు మాట్లాడుతూ కొమ్ము నరసింహారావు మృతి తీరనిలోటని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పాటించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంటాక్ట్ కార్మికులు కే.గురుమూర్తి, గోవిందుల నాగేశ్వరరావు గోవింద శ్రీనివాసరావు, గోవింద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లా వెంకటపూర్ గ్రామంలో బడి బాట



తొలిఅడుగు, గజ్వేల్ ఙ జూన్ 07 : నిన్న రాత్రి బంగ్లా వెంకటపూర్ గ్రామం లో బడి బాట ప్రచారం లో భాగంగా టీపీటీఫ్ గజ్వెల్ జోన్ ఆధ్వర్యంలో కళా జాత నిర్వహించడం జరిగింది,,, ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, విద్యార్థులు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు అలాగే టీటీఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు టీపీటీఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సుంచు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపగారి పాపిరెడ్డి,జిల్లా మహిళ కార్యదర్శి మంజుల జోన్ కన్వీనర్ జల్లెల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్,పంబాల ఎల్లయ్య, నేతి శంకర్,నర్సింలు గౌడ్, దమ్మని మల్లయ్య, స్వర్గం రాజేశం,ఓటకారి శ్రీనివాస్, యాదయ్య, పార్వతం,పురాణం శ్రీనివాస్ వేణు గోపాల్, మహేందర్ రెడ్డి, శ్యామల, గీతాంజలి, తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్, రమణాకర్, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో అక్కారం సత్తయ్య సార్ కళాబృందం చేసిన ఆటపాట,బడిబాట అవగాహన కార్యక్రమం విజయవంతం చేశారు.

# గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**– దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల. శంకర్ డిమాండ్**

తొలిఅడుగు, చిన్నకోదూర్, జూన్ 07 : గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలనిదళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) డిమాండ్ .దళిత బహుజన ఫ్రంట్,ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల .శంకర్ మాట్లాడుతూ ఇటివల గ్రామంలో జరిగిన బొంగ్రాయి ఉత్సవాలలో దళితేతర యువకులు డ్యాన్స్ చెస్తు ఆడ పిల్లలపై పడబొతుంటే అడ్డుకున్న దళిత యువకుడు ప్రవిణ్ అడ్డుకొని దాడికి ప్రయత్నించారు. మరుసటి రోజు గ్రామ పంచాయతి వద్ద పొన్ మాట్లాడుతుండగా రజనికాంత్,నవిన్ రెడ్డి,దేవెందర్ గౌడ్ ,హరి ,సందిప్ లు బండ రాయితో దాడి చెస్తుండగా అడ్డుకొని పొయిన ప్రవిణ్ తమ్ముడు శ్రీనివాస్ పై బండ రాయి,బండి తో దాడి చేసి చెయి విరగొట్టి హత్యయత్నం చేశారన్నారు. ఈ సంఘటన పై చౌదరిగూడెం పోలీసులకు పిర్యాదు చేసిన నిందితుల పై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అరన్నారు.నిందితుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు రక్షణ కల్పించాలన్నారు.పొలీసులు నిర్లక్ష్యం విడనాడకపొతే ఆందోళన తప్పదన్నారు. గతంలో దుర్గ మాత ఉత్సవాలలో సైతం దాడి జరిగిందన్నారు.ఎస్సీ ల భూములను సైతం అక్రమిస్తున్నారన్నారు.ఈ ఘటన ల పై అట్రాసిటి కేసులు అయినప్పటికి నిందితులను అరెస్టు చెయలేదన్నారు. లేని పక్షాన. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు

## సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇంటి సహకారం


తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 07 : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు పిట్టల వాడ ఏరియాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మాచర్ల మంజుల ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదల కలలను సాకారం చేస్తూ వాళ్ల పెదాలపై చిరునవ్వు చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి



తాజా మాజీ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్ ఎలగందుల స్వరూప శ్రీహరి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామంలో విధి దీపాలు వెలుగక ప్రజల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

- ఇల్లంతకుంట మండలం చిన్నకొమిటిపల్లి గ్రామంలో కరెంటు కోతలు
- పట్టించుకోని అధికారులు , గ్రామా ప్రజలకు ఇబ్బంది
- అధికారులు స్పందించి విధి దీపాలు వెలిగిస్తారా ? లేక పట్టనట్టు వుంటారా అని వేచిచూస్తున్న గ్రామప్రజలు




తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 07 : కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం లోని చిన్నకమిటిపల్లి గ్రామంలో గతపది రోజులుగా విద్యుత్ కోతల వాళ్ళ స్ట్రీట్ లైట్స్ రాక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు .కానీ అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . మరి అధికారులు స్పందించి వీధిదీపాలు వెలిగిస్తారో లేక పట్టనట్టు వ్యవహరిస్తారో అని చిన్నకోమటిపల్లి గ్రామా ప్రజలు చూస్తున్నారు . చీకట్లో పురుగు పాములా వాళ్ళ భయాందోళనకు గురవుతున్నారు కరంట్ అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ...

# త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీక

**– ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 07 : రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# సంపాదకీయం

సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. జీవులు ధ్భవించింది, పరిణ మించింది నీటి ఆధారంగానే. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు, భూమిలో 70 శాతం మహా సముద్రాలు ఉన్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97 శాతం మహా సముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చు కోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహా సముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరము లో 70-80 శాతము నీరే ఉంటుంది . సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారము ప్రపంచ జనాభా లో 25% సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు ... ఏప్రాణీ బ్రతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానము చేపలదే. తరువాత తాబేళు , తిమింగళాలు, సీల్సు, మున్నగు నవి. సముద్ర తీరాన్ని ఆధారముగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకము. ఇవి కాక కోరల్స్, మత్యాల నిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థము లేదు. ఆ వైద్యపరంగా వాడుతారు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. 1992 లో బ్రెజిల్ లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భముగా సముద్రాలమీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్ లును మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005 లో వచ్చిన సునామీ %ా%.. అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరము ఉందని తీర్మానించు కున్నారు. 2008 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభ మైంది. నాటి నుండి ప్రతియేటా జూన్ 08 న " సముద్ర/ సాగర దినోత్సవం" గా జరుపు కుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం" మహా సముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకో వడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలు గా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిసి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించ వచ్చును. వీటిలో అట్లాంటిక్ లో అత్యధికంగా 40, ఫసిఫిక్ లో 33, ఆర్కిటిక్ లో 17, అంటార్కిటిక్ లో 11, హిందూమహా సముద్రములో 9 ఉ న్నాయి. భూగోళము మీద మూడింట రెండు వంతులు మేర సముద్రము ఆవరించి వుంది. విస్తారమైన ఉప్పునీటి భాగాన్నే సముద్ర మంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూల ముగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడంవలనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలును సముద్ర గర్భము నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీ లో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80% ప్రజలకు మరియు సమాజానికి అంతర్జా తీయ షిప్పింగ్ ఉపయోగ పడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యేక లక్షణం నిరంతర చలనం. సముద్ర జలాలు ఒక్క క్షణము కూడా నిలకడగా ఉండవు. నిరంతరం ఏర్పడే అలలు అంతు చిక్కని లోతు సముద్ర జలాల ప్రత్యేకతలు. సూర్య చంద్రుల ఆకర్షణ శక్తి వల్ల సముద్రపు నీరు పైకి లేస్తుంది. అలా లేచిన నీటిని భూమి ఆకర్షణ శక్తి తనవైపు ఆకర్షిస్తుంది. అందువల్ల ఆ నీరు క్రమంగా ఒక అల రూపంలో సముద్రతీరం వైపు సాగుతూ వస్తుంది. సముద్రాలు, మహా సముద్రాలు, చిన్న నీటి వస్తువులు భూమిపై జీవనానికి ఆధారం. అవి లేకుండా ఆధునిక నాగరికత అసాధ్యం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉ ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి, సైనిక జలాంత ర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పని ఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతో పాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడి ఉంటుంది. ఉదాహరణకు, ఇంధనం. అదనంగా, వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధి చేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాల నుండి మురుగు నీరు మరియు చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాల లోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు మరియు ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. నీటి వనరులను నీటిని పొంద టానికి మాత్రమే కాకుండా, రవాణా, పారిశ్రామిక మరియు వైద్య ప్రయో జనాల కోసం కూడా ఉపయోగ పడుతుంది. భూమి యొక్క నీటి వనరులను ఉపయోగించే ప్రక్రియలో, చాలా హాని కలుగు తున్నది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. ఏదైనా సముద్రా నికి కాలుష్యానికి ప్రత్యేకమైన, స్థిరమైన మూలం ప్రవహించే నదులు. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా, మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్య తీవ్రంగా ఉంది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. అలాగే, కొన్ని జాతుల చేపలు (ప్రధానంగా ట్యూనా చేపల కుటుంబం నుండి) క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకంటే అవి యూ. ఎన్. గణాంకాల ప్రకారం 90% వద్ద పట్టుబడు తున్నాయి. సముద్ర జలం వల్ల లబ్దిపొందు తూన్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించు కోవడంలేదు. తన చర్యల వల్ల కాలుష్యము అధికమై భూతాపము పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టము పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

## బేగంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నరసింహులు

- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి
- అంఖితభావంతో విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలిన



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 07 : వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతూ రిసెప్షనిస్ట్ ఫిర్యాదిదా రులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమై నంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బం దికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలి పారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికా రులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహన దారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబో తుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, ఏఎస్ఐ ప్రేమ్ రాజ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు



తొలిఅడుగుణ మణుగూరు, జూన్ 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ సందర్భంగా రేగా కాంతారావు ముస్లిం సోదర సోదరీమణులకు శు భాకాంక్షలు తెలిపారు. త్యాగం,సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అన్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు.అల్లా దయతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## గాంధీభవన్లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన వోడితల ప్రణవ్



- హుజురాబాద్ అభివృద్ధే మా ఎజెండా

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 07 : హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ గాంధీభవన్లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వెంట దేశిని కోటి దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

- గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



తొలి అడుగు,: ప్రకాశం జిల్లా, జూన్ 07 : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు.

# గోహత్యలపై తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

- గోవుల మాంసం ద్వారా లక్షల రూపాయల వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియా...
- మే 7వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు జన జాగరణ కార్యక్రమం నిర్వహించిన గోరక్ష విభాగ్
- గోవు యొక్క మాంసంతో వందల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న గో మాఫియా...
- భాగ్యనగర్ కేంద్రంగా గోవుల యొక్క మాంసం వ్యాపారాన్ని నిర్వహిస్తున్న మాఫియా
- 1977 గోరక్షణ చట్టం ప్రకారం గోవుల హత్య నిషేధం
- మానవుని హత్యకు ఏ చట్టాలు అయితే వర్తిస్తాయో గోవుల హత్యకు కూడా అవే చట్టాలు వర్తిస్తాయి
- షాద్ నగర్ పట్టణంలో గో సంరక్షక్ కార్యకర్తలపై దుష్ప్రచారం
- దుష్ప్రచారాన్ని ఖండించిన విశ్వహిందూ పరిషత్ గోరక్ష రాష్ట్ర సహా ప్రముఖ్ రమేష్ బాబు, బజరంగ్ దళ్ స్టేట్ కన్వీనర్ శివ రాములు



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 07 : 1977 గో సంరక్షణ చట్టప్రకారం గోవుల హత్య నిషేధమని, మనిషి హత్యకు ఏ చట్టాలు అయితే వర్తిస్తాయో గోవుల హత్యకు కూడా అవే చట్టాలు వర్తిస్తాయని, భాగ్యనగర్ కేంద్రంగా గోవుల మాంసం ద్వారా లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుందని, కొన్ని వీడియోల ప్రకారం సుమారు 200 టన్నుల గోమాంస వ్యాపారాన్ని మాఫియా నిర్వహిస్తుందని విశ్వహిందూ పరిషత్ గోరక్ష రాష్ట్ర సహా ప్రముఖ్ రమేష్ బాబు, బజరంగ్ దళ్ స్టేట్ కన్వీనర్ శివరాములు తెలిపారు. మే 7వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగ్ జన జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించిందని, రైతులు ఆర్థిక స్వావలంబన దిశగా గోవులను పెంచుకోవాలి తప్పితే గోవులను అమ్ముకోకూడదని జన జాగరణ కార్యక్రమాల ద్వారా రైతులను చైతన్యపరిచే విధంగా విశ్వహిందూ పరిషత్ గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి రమేష్ బాబు శివరాములు మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరులు గోవు యొక్క మాంసంతో వందల కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేధం ఉన్నప్పటికీ గోవుల మాంసం ద్వారా వందల కోట్ల రూపాయల వ్యాపారం జరగడం చాలా విచారకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం మరియు ఈ సంవత్సరంలో విపరీతమైన గో హత్యలు జరుగుతున్నాయని, ఓటు బ్యాంకు రాజకీయాలపై తెలంగాణ ప్రభుత్వం గోహత్యలపై పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి విశ్వహిందూ పరిషత్ ఆపరేషన్ గోమాత ద్వారా ఇప్పటికే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ గోహత్య నిషేధం జరిగేంతవరకు విశ్వహిందూ పరిషత్ ఉద్యమాలు చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు.

షాద్ నగర్ పట్టణంలో గోవుల తరలింపు పై దుష్ప్రచారం

చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా గో సంరక్షణ విభాగ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరిస్తుంటే హైదరాబాద్ కు చెందిన గోమాఫియా షాద్ నగర్ టోల్ ప్లాజా వద్ద గోవుల తరలింపును అడ్డుకున్న కార్యకర్తలపై దాడులు చేసి, తిరిగి అదే కార్యకర్తలపై పట్టణంలో దుష్ప్రచారం చేస్తున్నారని, గోరక్షణ కార్యకర్తలు గో మాఫియా పై దాడి చేస్తున్నారని దుష్ప్రచారం జరగడాన్ని రమేష్ బాబు తీవ్రంగా ఖండించారు. గోవుల రవాణా జరగకుండా ఇప్పుడున్న చెక్ పోస్ట్ లను మరింత పటిష్టపరిచి గోవుల అక్రమ రవాణాను పూర్తిగా ఆపివేయాలని గోరక్షణ విభాగం డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.


## చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం



తొలి అడుగు, జమ్మికుంట, జూన్ 07 : జమ్మికుంట పట్టణ సి ఐ మాట్లాడుతూ ఈ నెల 14 శని వారం రోజున హుజురాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో మీ ఇష్టం పూర్వకంగా రాజీపడే కేసులలో రాజీపడేటట్లు సద్వినియోగం చేసుకోండి జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్? అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల ఆలోచించుకొని వారి ఇష్టపూర్వకంగా చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబ కి చెందిన వారు ఒకే గ్రామంలో,పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని సూచించారు.

## తల్లీ పేరుతో ఒక మొక్క నాటండి

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్,



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 07 : ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు గజ్వేల్ బిజెపి నాయకులు అమ్మ పేరు తో ఒక మొక్క నాటడం జరిగింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డులో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ రూరల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాలా వెంకట్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ రూరల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాలా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ వన మహోత్సవం సందర్భంలో ప్రధాని మాటలు, వారి స్ఫూర్తితో మేము సైతం మొక్కలు నాటడం జరిగింది సమిష్టి కృషితోనే పర్యావరణ సంరక్షణ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నే శేఖర్, బిజెపి పట్టణ కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, బిజెపి నాయకులు తలారి రాజు, ఇప్పా స్వామి, హరి కుమార్, జీవన్ రెడ్డి, రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోహన్నగారి రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 07 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు పూజిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం వారి స్వగృహంలో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో మోహన్నగారి రాజు పూజిత దంపతులకు శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ మోహన్నగారి రాజుకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మోహన గారి రాజు పూజిత దంపతులకు ముక్కోటి దేవతల అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి, కప్పు భాస్కర్ ,అరుణ్,వాసవి క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, సిరిపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా పండుగ




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 07 : ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. జమ్మికుంట మండలం బిజిగీర్ షరీఫ్ గ్రామంలోని శనివారం నాడు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసినారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి గారు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి గారు ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహెూన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహెూన్నత సాంప్రదాయాన్ని ముగ్ధుడైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి.కాబట్టి మనం పండుగ పరమార్థాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని సందడిగా కనిపించారు? తమ ఇంట్లో తయారుచేసిన షిర్ కురుమను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌కు పీయూష్ చావ్లా గుడ్‌బై




తొలి అడుగు, టీమిండియా సీనియర్ ఆటగాడు పీయూష్ చావ్లా అన్ని ఫార్మాట్‌ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ విషయాన్ని శుక్రవారం చావ్లా ఇన్‌స్టా వేదికగా ప్రకటించాడు. 36 ఏళ్ల పీయూష్ మూడు ఫార్మాట్‌లలోనూ భారత్‌కు ప్రాతినిథ్యం వహించాడు. 2007లో టి20 వరల్డ్‌కప్, 2011 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కెరీర్‌లో చావ్లా 3 టెస్టులు, 25 వన్డేలు, 7 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో చావ్లాకు ఎక్కువ అవకాశాలు లభించలేదు. అయితే దేశవాళీ క్రికెట్‌లో మాత్రం మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కెరీర్‌లో 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, మరో 319 టి20 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. చావ్లా దేశవాళీ క్రికెట్‌లో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిథ్యం వహించాడు. అంతేగాక ఐపిఎల్‌లో పలు ఫ్రాంచైజీల తరపున ఆడాడు. 2012, 2014లలో ఐపిఎల్ ట్రోఫీలు సాధించిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో చావ్లా ఉన్నాడు.

## విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్స్ చేస్తున్న కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 07 : వీణవంక పరిధిలో ఉన్నటువంటి కేరళ హై స్కూల్ విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా అడ్మిషన్స్ చేయడం ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేయాలన్న కోరిక నిన్న తేదీ 05/06/2025 రోజున బ్రాహ్మణపల్లి మరియు మల్లన్న పల్లి గ్రామాల మధ్య అడ్మిషన్ చేస్తున్న వీణవంక కేరళ హై స్కూల్ సిబ్బంది స్కూల్ బస్ నెంబర్ టిఎస్ 02 యు డి 9275 గల వాహనం లో కేరళ హై స్కూల్ యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలు లెక్కచేయకుండా అడ్మిషన్ అడ్మిషన్ చేస్తూ అడ్డుకున్న విద్యార్థి సంఘ నాయకులు అయినటువంటి గడ్డం శ్రీకాంత్ ఏఐఎఫ్డిఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య మరియు పిడిఎస్యు కరంకొండ శ్రావణ్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా నాయకులు అనిల్ హరీష్ రవీందర్ ల పైన కేరళ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థి సంఘ నాయకుల పైన దురుసుగా మాట్లాడుతూ భక్తుల రాజు పిడిఎస్యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పైన దాడి చేయడం సిగ్గుచేటు నిబంధనలు పాటించకుండా అడ్మిషన్ చేస్తూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ప్రజలను చైతన్యవంతులుగా చేసే క్రమంలో విద్యార్థి సంఘ నాయకుల పైన దాడి చేసిన స్కూలు యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు పెట్టాలి విచారణ చేసి స్కూల్ యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం చేస్తున్నాం.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వము ధ్యేయం

**– జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**



తొలిఅడుగు,హుజురాబాద్, జూన్ 07 : పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్ కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి మొగ్గుపోసి ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నగు రం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్ నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల సమ్మయ్య చెరుకు దేవేందర్ పోల్సాని శ్రీనివాసరావు కవ్వంపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇంటితో పేదోడి కల సాకారం చేసిన తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వం

**– రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తొలి అడుగు, హుజురాబాద్, జూన్ 07 : ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల సాకారం చేస్తూ ఈ రోజు జమ్మికుంట మున్సిపల్ లో 15వ వార్డ్ కేశవపూర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్‌కు ధన్యవాదాలు లితెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, మార్కెట్ వైస్ చైర్మన్ సత్తిష్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కుమ్మరి శ్యామ్ 15వ వార్డ్ నాయకులు పాతకాల అనిల్ మరియు సతీష్, సుధాకర్, ప్రణయ్ అఖిల్ , తదితరులు పాల్గొనడం జరిగి

# బన్నీ-అట్లీ.. అప్‌డేట్ రెడీ





తొలి అడుగు, గత ఏడాది పుష్ప: ది రూల్ చిత్రంతో భారీ విజయాన్నందుకున్నాడు అల్లు అర్జున్. దీని తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా చేయాల్సింది బన్నీ. కానీ అది వెనక్కి వెళ్లి.. దాని స్థానంలోకి అట్లీ చిత్రం వచ్చింది. రొటీన్ మాస్ మసాలా సినిమాలు తీసే అట్లీతో సినిమా ఏంటి అని ముందు బన్నీ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు కానీ.. ఈ సినిమా ప్రి విజువలైజేషన్ వీడియో వచ్చాక మాత్రం వారి ఆలోచన మారింది. అట్లీ ఈసారి హాలీవుడ్ స్థాయి సైఫై థ్రిల్లర్ ఏదో ట్రై చేస్తున్నాడని.. ఈ సినిమా లేవెలే వేరుగా ఉండబోతోందని ఆ వీడియో సంకేతాలు ఇచ్చింది. ఈ సినిమా నుంచి ఇప్పుడు తర్వాతి అప్‌డేట్ రెడీ అయింది. శనివారం ఉదయం 11 గంటలకు ఆ అప్‌డేట్‌ను పంచుకోనున్నట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. బన్నీ-అట్లీ సినిమా నుంచి రాబోతున్న అప్‌డేట్ హీరోయిన్ గురించే అని సమాచారం. ఇటీవలే సందీప్ రెడ్డి వంగ-ప్రభాస్‌ల చిత్రం స్పిరిట్ నుంచి అనూహ్య పరిస్థితుల్లో వైదొలిగిన దీపికా పదుకొనేను బన్నీకి జోడీగా తీసుకుంటున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడా విషయాన్నే అధికారికంగా ప్రకటించబోతున్నారట. మరి దీపిక ఈ సినిమాలో భాగం కానున్నట్లు జస్ట్ సమాచారం ఇస్తారా.. లేక ఆమె ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేస్తారా అన్నది చూడాలి. ఈ చిత్రంలో ఇంకో ఇద్దరు స్టార్ హీరోయిన్లకు చోటు ఉంది. అందులో ఒకరు జాన్వి కపూర్ కాగా.. మరొకరు మృణాల్ ఠాకూర్ అని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రంలో బన్నీ త్రిపాత్రాభినయం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే. మూడు పాత్రలకు ముగ్గురు హీరోయిన్లు జోడీ అన్నమాట.



## 'బ్యాచిలర్స్ ప్రేమ కథలు'

తొలి అడుగు, యస్.యం.4 ఫిలిమ్స్ బ్యానర్ పై గీతా సింగ్, కార్తీక్, కాశీ మదన్, ఇషాని, చలానా అగ్నిహోత్రి, శృతి లయ నటీనటులుగా యం.యన్.వి సాగర్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'బ్యాచిలర్స్ ప్రేమ కథలు'. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన దర్శకులు వి.సముద్ర కెమెరా స్విచ్ఛాన్ చేయగా, దర్శకులు వీరశంకర్ క్లాప్ ఇచ్చారు. దర్శక, నిర్మాత సాగర్ మాట్లాడుతూ, 'నేను తీసిన 'కాలం రాసిన కథలు' సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆ ఉత్సాహంతోనే దానికి సీక్వెల్‌గా 'బ్యాచ్‌లర్స్ ప్రేమ కథలు' సినిమా తీస్తున్నాను. ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి సోషల్ మెసేజ్ ఇవ్వబోతున్నాను. అలాగే ఈ చిత్రంతో నూతన నటీనటులను ఇండిస్ట్రీకి పరిచయం చేస్తున్నాను. ఈ నెలలోనే షూటింగ్ స్టార్ట్ చేస్తాం. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నాం' అని తెలిపారు. 'అందరూ నా పాత్రకు కామెడీ ఎక్స్పెక్ట్ చేస్తారు. కానీ అందుకు భిన్నంగా ఈ సినిమాలో ఎమోషనల్ పాత్ర చేయ బోతున్నాను. ఈ సినిమా ద్వారా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాత సాగర్‌కి థ్యాంక్స్' అని నటి గీతా సింగ్ చెప్పారు. నటుడు కార్తీక్ మాట్లాడుతూ,'యూత్ మెచ్చే మంచి మెసేజ్ ఉన్న ఇలాంటి సినిమా ద్వారా ఇండిస్ట్రీకి పరిచయం చేస్తున్న సాగర్‌కి నా ధన్యవాదాలు' అని అన్నారు. ఈ చిత్రానికి డిఓపి : ప్రసాద్ ఎస్, మ్యూజిక్ : మెరుగు అరమాన్, ఎడిటర్ : నందమూరి హరి.

## త్రిషను ఇలా చూపకండి ప్లీజ్



తొలి అడుగు, తాజాగా విడుదలైన థగ్ లైఫ్ లో త్రిష పాత్రను చూశాక అభిమానుల నుంచి ముక్తకంఠంతో వినిపిస్తున్న కోరిక ఇదొక్కటే. విడుదలకు ముందు ట్రైలర్ చూశాక తను కమల్ హాసన్ తో రొమాన్స్ చేయడం గురించి సోషల్ మీడియాలో రకరకాల కామెంట్స్, మీమ్స్ వచ్చాయి. ఇదే విషయం తనను ఇంటర్వ్యూలో అడిగితే తెరమీద చూడండి, థ్రిల్ అయ్యే ట్విస్టు ఉంటుందని చెప్పింది. తీరా చూస్తే ఇటు కమల్ అటు శింబు ఇద్దరితో రొమాన్స్ పెట్టిన దర్శకుడు మణిరత్నం అసలేం చెప్పాలనుకున్నాడో ఎంత బుర్రలు బద్దలు కొట్టుకున్నా అర్థం కాలేదు. పైగా త్రిష క్యారెక్టర్ కిచ్చిన ఎండింగ్ చూశాక నోటమాట రావడం కష్టమే.సెకండ్ సెటప్, వేశ్యగా స్టార్ హీరోయిన్లను చూపించడం కొత్త కాదు. ఆ మాటకొస్తే వేదంలో అనుష్క ఎంత అద్భుతంగా పెర్ఫార్మ్ చేసిందో ఎవరూ మర్చిపోలేం. కానీ థగ్ లైఫ్ లో త్రిషకు అంత స్కోప్ దొరకలేదు. అసలు మణిరత్నం టేస్ట్ ఇంతగా పడిపోయిందా అని చెప్పేందుకు ఒక చిన్న ఉదాహరణ చెప్పాలి. జైలు నుంచి బయటికి వచ్చిన కమల్ హాసన్ మూడు రోజులు త్రిష ఇంట్లోనే గడుపుతాడు. వాళ్ళ బంధం గురించి బయట వృద్ధురాలైన వడవుక్కరసి వర్ణించడం వింటే బి గ్రేడ్ కంటే అన్యాయంగా ఉంటాయి. అసలీ పాత్ర లేకపోయినా కథకు ఎలాంటి ఇబ్బంది లేదు అనేలా త్రిషని చూపించడం ట్రాజెడీ. సరే తమిళంలో ఎలా చూపించినా ఓకే కానీ త్రిష నుంచి నెక్స్ట్ రాబోయే సినిమా విశ్వంభర. చిరంజీవి హీరో అందులోనూ ఫాంటసీ మూవీ కనక తగినంత ప్రాధాన్యం దక్కి ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే గుడ్ బ్యాడ్ అగ్లీతో ఓ మోస్తరు హిట్ థగ్ లైఫ్ తో అల్ట్రా డిజాస్టర్ అందుకున్న త్రిషకు మెగా మూవీ ఎలాంటి బ్రేక్ ఇస్తుందో చూడాలి. దీంతో పాటు మోహన్ లాల్ తో కలిసి నటించిన రామ్ కూడా లైన్ లో ఉంది. కాకపోతే షూట్ ఇంకా బాలన్స్ ఉంది.